విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 29, డిసెంబర్ 2022

పింఛన్లు, రేషన్ కార్డులు యధాతధంగా ఇవ్వాలి

విశాలాంధ్ర – గుంతకల్లు : నియోజకవర్గంలో పింఛన్లు, రేషన్ కార్డులు యధాతధంగా ఇవ్వాలని బుధవారం సిపిఐ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లా

దుతూ గతంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత మొదలగు పింఛన్లు ఎంపిక చేసే ముందు ఆనాటి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పింఛన్లు రేషన్, కార్డులు ఇవ్వడం జరిగింది. కానీ నేడు వారులో వేలమంది అనర్హులుగా నేడు గుర్తిస్తున్నారు. దీనిలోపం అధికారులు, ప్రజాప్రతినిధులదే ఆనాడు అర్హులు కావడం ఈనాడు అనరులు గా కావడం ప్రభు త్వానికే సిగ్గుచేటు. అంతేకాకుండా నేడు ప్రతి ఒక్క సంక్షేమ పథకం ఆన్లైన్ ద్వారానే పొందాలని ప్రజలకు అర్థం కాని ఆన్లైన్ సిస్టం పెట్టి ,ప్రజలు అనార్హ పాలవుతున్నారు. తిరిగి అధికారుల దగ్గరకు పోతే ఆన్లైన్లోపముంది ఆన్లైన్ ఓపెన్ కాలేదు, అని చెప్పి సచివాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పుతున్నారే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదు. నేడు ప్రజలను నరకయాత్రలోకి నెట్టుతున్నారు. మరో ప్రక్క గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను అనేక కారణాలతో తొలగిస్తూ, నేడు మేము ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది. ఈ ప్రభుత్వం 20 పింఛన్లకి ఒక పింఛన్ తొలగించడం బాధాకరం. రేషన్ కార్డు వల్ల ఫ్రీ రియంబర్స్మెంట్ మరియు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా విద్య ,వైద్యం అందేవి, ఎవరిదో నాలుగు చక్రాల వాహనం మీకు ఉందని నాకు ఆన్లైన్ చెబుతుందని తొలగించడం. 300 పైబడి విద్యుత్ యూనిట్లు వాడారని, భూమి లేకున్నా మీకు భూమి ఉందని, అదేవిధంగా ఇంట్లో ఉద్యోగం చేస్తున్నారని సాకుతో తొలగించడం చాలా బాధాకరం మరియు లోకల్ నాయకులు వెంటనే పాత పద్ధతుల్లో రేషన్ కార్డు మరియు పింఛన్లు వెంటనే పరిష్కరించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పీసి కుల్లయ్యప్ప, ఉమ్మర్ భాష, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలపై అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర – అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ బుధవారం సందర్శించి జిల్లా వ్యాప్త ంగా అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలనూ పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

డా. యుగంధర్ అసిస్టెంట్ కలెక్టర్కి వివరించారు. జిల్లా లో నూతనంగా అమల వుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు, గర్భవతుల కు బాలింతల కు అందుతున్న సేవలు మరియు తక్కువ బరువు తో పుట్టిన పిల్లల సంరక్షణ గురించి, రక్త హీనత నివారణ కోసం చేపడుతున్న చర్యల గురించి వివరిం చారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమాన్ని కూడా వివరించారు. క్షయ,కుష్టు, ఎయిడ్స్, మీద జిల్లా లో చేపడుతున్న అవగాహనా కార్యక్రమాల గురించి తెలిపారు. హెల్త్ మానేజ్మెంట్ సిస్టం, ప్రత్యుత్పత్తి ఆరోగ్య వ్యవస్థ గురించి తెలియ జేశారు. చిన్న పిల్లలకి అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహణ గురించి వివరించారు. క్లినికల్ ఆక్ట్, మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ అమలు గురించి తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో హాజరైన జిల్లా ప్రోగ్రాం అధికారులు వారికి సంభందించిన ఆరోగ్య కార్యక్రమాలు అన్నిటినీ క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా.సుజాత, డా.నారాయణ స్వామి, డా. మనోజ్, డా. అనుపమ జేమ్స్, డా. కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ మోసెస్, మలేరియా అధికారి ఓబులు, మారుతి ప్రసాద్, కిషోర్,ఫణి, డిప్యూటీ డెమో త్యాగరాజు,వీరమ్మ, ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

విశాలాంధ్ర – రాయదుర్గం : పట్టణంలోని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎస్ఎఫ్ ఘనంగా క్రీడా పోటీలను మండల విద్యాధికారిణి నాగమణి, పట్టణ ఎస్సై సుమన్ చేతులమీదుగా క్రీడా పోటీలు కార్యక్రమం నిర్వహించారు.ఎంఈఓ నాగమణి, ఎస్సై సుమన్ మాట్లా డుతు ఐదు మండల విద్యార్థుల్లో ఉన్నటువంటి క్రీడా పోటీ లను వారికి ఉన్నటువంటి మేధస్సు బయటికి తీయడానికి క్రీడల్లో రావాలి, ఎంతోమంది క్రీడాకారులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థి యువజన సంఘాలు

నిర్వహించిన క్రీడా పోటీలను వారు అభినందనలు తెలియజేశారు. అనంతరం క్రీడా విజేతలును తెలియజేశారు. ఐదు మండలాల విద్యార్థిని విద్యార్థుల టీం లు దాదాపు 45 కబడ్డీ జట్లు పాల్గొన్నగా అందులో కబడ్డీ కాలేజ్ విద్యార్థులు ఫైనల్లో, బొమ్మనహాల్ కాలేజీ విద్యార్థుల పైన రాయదుర్గం మోడల్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా గెలవడం జరిగింది. అదేవిధంగా స్కూల్ లెవెల్ బాలికలు ఫైనల్ లో బొమ్మనహాల్ మండలం కేజీబీవీ పాఠశాల పైన బొమ్మణహాల్ మండలం జడ్పిహెచ్ఎస్ స్కూల్ విజేతలు గెలపొందడం జరిగింది. ఈ క్రీడా పోటీలు కార్యక్రమంలో తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అంజి, రాజు, అధ్యక్ష కార్యదర్శులు కుమార్, కోట్రెష్, రాయదుర్గం మండల కార్యదర్శి అనిల్ కుమార్ , తాలూకా ఆర్గనైజషన్ కార్యదర్శి వంశీ, కణేకల్ మండలం కార్యదర్శి శాంత్రాజ్, నాయకులు వీరేష్, నవీన్, అఖిల్, నిఖిల్, హరీష్, వీరేష్, అశోక్, హరీష్, మల్లేష్,వెంకటేషులు, అభిషేక్, జానీ, రాహుల్, నాయకులు శివ, మంజు, సింహాద్రి, వంశీ,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి భవనాలు మంజూరు

విశాలాంధ్ర – ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గంలో42 నూతన అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అనుమ తులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయనవిలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో దాదాపు 64

అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల ఇబ్బందులకి గురవుతున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి వజ్రకరూరు మండలానికి సంబంధించి 14, విడవనకల్లు కు 10, ఉరవకొండ మండలంలో 18అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి ఎన్ఆర్ ఈజీఎస్, నాబార్డ్, నాడు- నేడు పథకాలు కింద నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన 22 నూతన భవనాలు కూడా త్వరలోనే నాడు -నేడు పథకం కింద మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి మరియు మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను,మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన తెలిపారు. నూతన భవనాల మంజూరుకి అనుమతులు ఇవ్వడం వల్ల ముఖ్యమంత్రికి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

విశాలాంధ్ర – కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా హీరేహాల్ వద్ద ఆయుధాల ముఠా అరెస్టుపై వస్తున్న అసత్య ప్రచారాల మీద కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీవాసులు బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండు రోజులకు క్రితం ఆయుధాలు, నకిలీ నోట్లు సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఐతే ఈ ముఠాతో కొందరు రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాతో పాటు పలుపత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రచారం చేశాయి. దీనిపై కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు తీవ్రంగా స్పందించారు. ఈ ముఠాతో ఎవరికి సంబంధం లేదని, ఏ రాజకీయ నాయకుడి అనుచరులకు ఈ ముఠాతో సంబంధాలు లేవని తమ దర్యాప్తులో తేలిందన్నారు. అవస్తవాలు,లేనిపోనివి ఆపాదించి అలజడి సృష్టించే వారిపై నిఘా పెట్టామన్నారు.

ఉచిత ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామంలో ఉన్న

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 8వ తరగతి విద్యార్థుల కు ప్రధానో పాధ్యాయురాలు క్రిష్ణవేణి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి చేతుల మీదుగా ట్యాబులు పంపిణి చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ట్యాబులు ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకొని ఉన్నత చదువులలో పురోగతి సాధించాలని తెలియజేసారు. అత్యదుత ట్యాబులు అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి. శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పంపిణి కార్యక్రమంలో జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అనిత బసవరాజు, వైస్సార్సీపీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, ఉప సర్పంచ్ బోయ నారాయణ, విద్యా కమిటీ చైర్మన్ బోయ వన్నూరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,రాజులరామాంజి పాల్గొన్నారు.

విశాలాంధ్ర – కూడేరు : మండల కేంద్రంలోని కూడేరులో జడ్పీ హైస్కూల్ నందు బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ని పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి విశ్వేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ పంపిణీ చేశారు. ఎంపీపీ నారాయణరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ను సాగనంపండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : ఏ గడపకు వెళ్ళి నా మనకు ఇదేమి కర్మ జగన్ ను సాగనంపండి అని ప్రజలు అంటున్నారని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ధనుంజయ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం క్యాంపు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ వైకాపా ప్రభు త్వం పాలనా లో ప్రజల కష్టాలను వివరించారు. రాష్ట్ర ప్రజలను అప్పుల్లోకి తీసుకెళుతున్న జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో వైకాపాకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల మోహన్, గోవిందు, ప్రభాకర్ నాయుడు, సైకిల్ షాప్ హనుమంతు, కావలి శ్యామల జయసింహ, తిమ్మప్ప, నాగార్జున, కావలి దేవేంద్ర, సత్తన్న పాల్గొన్నారు.

కెజీబీవీ పాఠశాలల మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర – అనంతపురం అర్బన్ : కేజీబివి పాఠశాల విద్యార్థుల ప్రాణాలను ప్రజా ప్రతినిధులు విద్యాశాఖ అధికారులు గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళ్ళాయ్ స్వామి, చిరంజీవి విమర్శించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని సర్వశిక్షా అభియాన్ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘం నాయకులు, పలువురు విద్యార్థులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,సింగనమల కేజీబీవీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధు లు జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థులు అనారోగ్యాల పాలౌతు న్నారని ఘాటుగా విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు,కేజీబీవీ హాస్టల్ల పర్యవేక్షణ చేపట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సహా డీఈవో ఇతర అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఏకరువు పెట్టారు.జిల్లాలో కొత్త ఫుడ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసి కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

వారానికి ఒక్కసారైనా కేజీబీవీ పాఠశాలలను పర్యవేక్షించాలని సూచించారు. కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓ రెబకా ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని విద్యార్థుల సమస్యల కోసం ప్రజా స్వామ్య బద్ధంగా చేస్తున్న పోరాటాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు.పోలీసులు తమ పద్ధతి మార్చుకొ వాలని హితవు పలికారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శులు ఆనంద్,వంశీ,నాయకులు శశి, ఆనంద్,సిద్దు, చిన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న ఉచిత ట్యాబుల పంపిణీ

విశాలాంధ్ర – యాడికి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఉచిత ట్యాబ్స్ పంపిణి కార్యక్ర మంలో బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరైయ్యారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ ఒడ్డి ప్రవేశపెట్టిన విద్యదివేన రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థిని, విద్యార్థులకు, 59,176 మంది ఉపాధ్యాయులకు పంపిణి చేయనున్నట్లుయాడికి మండల వ్యాప్తంగా 520 ట్యాబ్ల పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బాలరమేష్ బాబు,ఎం ఈఓకాశప్ప,ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ మ్మ,ఎంపీడీఓ వెంకటేశ్వ ర్లు,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరినాథ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పందు అనురాధ,ఉప సర్పంచ్ కాస చంద్రమోహన్, స్కూల్ చైర్మన్ ఓగేటి రంగ నాయకులు,బ్రహ్మానంద రెడ్డి,గుంత తిరుపతి ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు,అవుకు నాగరాజు, గొద్దుమర్రి రామమోహన్,వార్డ్ మెంబెర్స్ బాలపెద్దయ్య,శ్రీధర్,చిట్టెం రెడ్డి బాలారెడ్డి,యాడికి రవిబాబు, యంపాలకు బాలగంగయ్య, సాగర్, బాలకృష్ణ,దూద్ వలి, వైసీపీ నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యలో నవశకానికి నాంది

విశాలాంధ్ర -బొమ్మనహాళ్ : విద్యలో విప్లవాత్మక మార్పు లతో పాటు నవ శకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాంది పలికారని వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ, సర్పంచ్ శకుంతలమ్మ రామాంజనే

యులు అన్నారు. బుధవారం మండలంలోని దర్గా హొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ, సర్పంచ్ తో పాటు వైకాపా నాయకులు హాజరై మాట్లాడారు. ట్యాబ్ ల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు చేకూతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మనోహర్, ఎంపీటీసీ శ్రీదేవి రామకృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ వన్నూరు స్వామి, జలంధర్, కళేకుర్తి ఉన్నూరు స్వామి, ప్రధానోపాధ్యాయుడు రవి, ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, రజాక్ వలి, పి డీ ప్రసాద్, ఇబ్రహీం సాబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర కానుకగా పింఛన్లు తొలగిస్తున్నారు

విశాలాంధ్రబ్యూరో – అనంతపురం : సీఎం జగన్ పేద ప్రజలకు నూతన సంవత్సర కానుకగా పింఛన్లు తొలిగిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పండుగలు వస్తే కానుకలు వచ్చే వని.. కానీ ఇప్పుడు మాత్రం కోతలు కనిపిస్తు న్నాయని సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో పెన్షనర్లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 62లక్షల మందికి పైగా ఉన్న పెన్షన్ దారులలో

భూమి ఎక్కువ ఉందని.. 3 వందల యూనిట్ల కన్నా ఎక్కువ కరెంటు వాడుతున్నారని.. మరి వారందరికీ పింఛన్లు తొలగిస్తారా అని ప్రశ్నించారు. పింఛన్లు అందుకున్న కొందరు లబ్దిదారుల పిల్లలు ఉద్యోగాలు చేస్తూ ట్యాక్స్ లు కడుతుంటే వారికి కోతలు విధిస్తున్నారని.. అలాగే ఉపాధి కోసం లగేజ్ వాహనాలు, కార్లు తెచ్చుకుంటే వాటిని కూడా కారణంగా చూపి పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గణాంకాల ప్రకారం సుమారు 2లక్షల 10వేల మంది పెన్షన్ దారులకు నోటీసులు ఇచ్చి వివరణ అడిగారన్నారు. కానీ వాస్తవంగా అంతకు నాలుగింతలు ఉన్నట్టు తెలుస్తోంద న్నారు. అంటే ఇంత మందికి పింఛన్లు తొలగించే కుట్ర జరుగుతున్నది వాస్తవం కాదా అని నిలదీశారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల్లో నోటిస్ లు ఇచ్చి సుమారు 2వేల 5వందలకు పైగా పెన్షన్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెన్షన్ వస్తున్న ఏ ఒక్క పెన్షన్ దారుకి కూడా అన్యాయం చేసినా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. గతంలో మూడు వేల రూపాయిలు పింఛన్లు ఇస్తామం టూ ప్రచారం చేసిన జగన్ ఇప్పుడు ఉన్న వాటిని తొలగిం చారన్నారు.తన జన్మదినం పూర్తి చేసుకున్న మరుసటి రోజే పింఛన్లలో కోత విధిస్తూ పేద ప్రజలను కన్నీరు పెట్టిస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో ఉన్న కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భూములు, వాహనాల విషయం లో చంద్రబాబు చాలా సడలింపు లు ఇచ్చారన్నారు. ఇప్పుడు కూడా జిల్లాలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా అలాంటి సడలింపులే ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలోఅర్హతఉన్నప్రతిఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు, రేషన్ కార్డులు ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు... నేడు ఆత్మకూరు మండలంలో పాదయాత్ర.....రైతు కోసం తెలుగుదేశం పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్ర 5వ వారం నేడు ఆత్మకూరు మండలంలో నిర్వహించనున్నారు. వారం రోజుల క్రితమే ఈ పాదయాత్ర జరగాల్సి ఉన్నా.. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో నేడు నిర్వహిస్తున్నట్టు సునీత తెలిపారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామం నుంచి పాదయాత్ర మొదలవుతుందని.. అక్కడి నుంచి సింగంపల్లి తాండ, వై.కొత్తపల్లి, పి.యాలేరు గ్రామాల నుంచి ఆత్మకూరు మండల కేంద్రం వరకు సాగుతుందన్నారు. మొత్తం 16 కిలోమీటర్లు పాదయాత్ర సాగనుంది. వైసిపి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయం మీద ఆత్మకూరు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పరిటాల సునీత పిలుపునిచ్చారు.

విద్యలో కొత్తపుంతలు తొక్కించేందుకే ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర- రాప్తాడు : పాఠశాలల్లో 8వ తరగతి నుంచే సాంకేతికవిద్యను

కొత్తపుంతలు తొక్కించేందుకే ప్రభుత్వం ట్యాబ్ లు పంపిణీ చేస్తోందని ఎంఈఓ మల్లికార్జున అన్నారు. రాప్తాడు జెడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాకనుక పథకంలో భాగంగా బుధవారం ట్యాబ్ లు పంపిణీ చేశారు. హెచ్ఎం బి నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ, నాయకుడు మన్నల రవికుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు పనుల ద్వారా పాఠశాల ఆధునికీకరణ ద్వారా సీఎం జగన్ విద్యను ఉన్నత స్థానంలో నిలపడానికి కృషిచేస్తున్నారన్నారు. ట్యాబులు ద్వారా ఒక నూతన విద్యా విధానం అమలుకు శ్రీకారం చుట్టారని, ఈ టాబ్లెట్ ద్వారా బై జ్యూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, విద్యార్థులకు ఉపయోగపడేలా రూపొందించడం శుభ పరిణామమన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను ఒక మంచి నడవడికతో తీర్చిదిద్దిప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందన్నారు. తెలియజేశారు. టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఇనుమడింపజేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేలా బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీ ఎన్. కేశవమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్థిక,రాజకీయ,లింగ సమానత్వమ జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర – విడపనకల్లు : మండలం గడేకల్ గ్రామపంచాయతీలో

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందుబాటు లో ఉంటున్నారా అని ప్రతిగడపకు వెళ్లి అడగడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతోసమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఏ ప్రభుత్వము కూడా ఇంత పారదర్శకంగా పరిపాలించిన దాఖలాలు లేవు. ఏ సంక్షేమ పథకమైన కూడా నేరుగా లబ్దిదారుల ఖాతాలో మధ్యవర్తి జోకం లేకుండా నగదు ఇవ్వడం జరుగుతుందని, గత ప్రభుత్వాల నుండి చూస్తూనే ఉన్నాం బడ్జెట్లో మాత్రం లక్షల కోట్లు అన్నారే కానీ నేరుగా ప్రజలకు వచ్చిన సందర్భాలు లేవు, కానీ నేడు నేరుగా ప్రజల ఖాతాల్లోకి బడ్జెట్లో ప్రవేశపెట్టిన డబ్బు జమ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ మార్పును గమనించాలని, కాబట్టి గత టిడిపి ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజల ను ముంచిన ప్రభుత్వం అని, కానీ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి, నగదును నేరుగా ప్రజలకు పంచిన మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం కావాలో గుర్తించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖ అధికారులువాలంటీర్లు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

విశాలాంధ్ర-రాప్తాడు : విద్యార్థులు భవిష్యత్‌లో రక్తదానం చేసి

ప్రాణదాతలుగా నిలవా లని కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ సూచిం చారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఆధ్వర్యం లో విద్యార్థినీ, విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ రవీంద్రరెడ్డి, హాజరయ్యారు. ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలు కాపాడే రక్తం జీవన వాహిని అన్నారు. శరీర అవయవంలోని ప్రతి కణజాలానికి రక్తం రక్షణ ఇస్తుందన్నారు. అటువంటి విలువైన రక్తగ్రూపు ఏంటో తెలుసుకోవడం చాలా అవసరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తమకు రక్తం ఎక్కించాలన్నా, ఇతరులకు రక్తదానం చేయాలన్నా రక్త గ్రూపు అవసరమన్నారు. ఈ క్యాంపులో దాదాపు 400 మందికి రక్తగ్రూపు నిర్ధారణ చేశామన్నారు. వారం రోజుల ఈ క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హంపాపురం గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చేలా మొక్కలు నాటడంతోపాటు ప్రజల ఆరోగ్యం బాగుండేలా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో సీఈఓ ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖ రరెడ్డి, మానవతా రక్తదాన ఉద్యమ నిర్మాత తరిమెల అమర్నాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులునాయక్, పీడీ రమేష్ తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికులకు పాస్ బుక్కులు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ

మండపంలో బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేనేత కార్మికులకు సబ్సిడీ పాస్ బుక్కులు అందజేశారు.సందర్భంగాఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తెలుసని, చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోం దని, ముఖ్యంగా నేతన్న నేస్తం కింద ప్రతి చేనేత కార్మికుడికి సంవత్సరానికి 24 వేల రూపాయలు అందజేస్తు చేనేత కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపారన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాడు, వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, ఎంపీడీవో వెంకటేశులు,సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మావిళ్ళ నారాయణస్వామి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – శింగనమల : జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మం డల కేంద్రంలో ఓ బి సి జిల్లా చైర్మన్ రామ్ చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమ క్షంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకో వడం జరిగినది. ఓబిసి జిల్లా

అధ్యక్షుడు రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 138 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ స్వతంత్ర పోరాటంలో మరువలేని సేవలందించి భారతదేశ పేదరిక నిర్మూలన, ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీటీల అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రయత్నించిందని, ఎంతోమంది నాయకుల త్యాగబలమే ఈరోజు మనం జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమని, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండ కట్టాలని రాహుల్ గాంధీ నాయకత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎదుర్కోవటానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అండగా ఉండాలన్నారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు రఫీ, ఎస్సీ సెల్ నాయకుడు చిరంజీవి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాము, నాగముని, రాముడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షులుగా కె.కిష్టప్ప

విశాలాంధ్ర – ఉరవకొండ : విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ ఉరవ కొండ తాలూకా అధ్యక్షులుగా కె. క్రిష్టప్ప ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఈనెల 17వ తేదీన నిర్వహించిన అసోసియే షన్ సర్వ సభ్య సమావేశంలో నూతన కమి టీని ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఎన్నుకున్న కమిటీని బుధవారం ప్రకటించారు. అధ్యక్షు లుగా కె.క్రిష్టప్ప, ఉపా ధ్యక్షులుగాపోతప్ప, ఎస్ నజీర్, ఎం ఎర్రి

స్వామి, కార్యదర్శిగా ఎన్. వెంకటస్వామి, సహాయ కార్య దర్శులుగా చౌడప్ప, దత్తాత్రేయ, బి కృష్ణ మూర్తి, కోశాధికారిగా చెన్నా రాయుడు, కార్యవర్గ సభ్యులుగా గురుస్వామి, రసూల్, బిఎర్రిస్వామి, ఎన్. నారాయణ, హరిదాసు, తంబన్న, లింగన్నగౌడ్, వీరన్న హలీమాభి ని ఎన్ను కున్నట్లు వారు తెలిపారు. ఈ నూతన కమిటీ 2023 జనవరి ఒకటి నుంచి 31-12- 2025 వరకు కొనసాగు తున్నట్లు వారు తెలిపారు.విశ్రాంతి ఉద్యోగుల యొక్క సమస్యల పరిష్కారానికి తమ వంతుకృషిచేస్తామనినూతనఅధ్యక్షులుక్రిష్టప్పకార్యవర్గ సభ్యులు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 29, డిసెంబర్ 2022

ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీ

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం నూతనంగా ఏఐఎస్ఎఫ్ మండల కమిటీని 31 మందితో ఏర్పాటు చేసినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లేపాక్షి ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా ఉదయ్ కిరణ్, కార్యదర్శిగా పవన్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ గౌస్,లోకేష్, సాగీర్, అబ్రహం, సహాయ కార్యదర్శులుగా సురేష్, భరత్, షాకీబ్, మహేష్, అశోక్ మిగిలిన వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ నాయకులు మాట్లాడితూ రాబోవు రోజుల్లో మండలంలో గల విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నాయకులు శేఖర్, సంతోష్, భరత్,అనిల్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సచివాలయములోని ఉద్యోగులు అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మండల పరిధిలోని దర్శనమల, నేలకోట, ఏలుకుంట్ల, గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్న తీరు, వాటిని అమలు చేస్తున్న పద్ధతిని ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా సచివాలయాల్లో అందిస్తున్న సేవలను కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చాలని, అనదుగులకు ఎవ్వరికీ పథకాలు అందకుండా చూడాలని తెలిపారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ను పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. ఏపీ సేవ సర్వీసెస్, ఈ శ్రమ, హౌసింగ్ కన్సిటెంట్ రితంస్ ను సక్రమంగా అమలు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదులను విచారణ చేసి అధికారుల ద్వారా పరిష్కరించే దిశలో అందరూ తమ విధులను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యూగేశ్వరి దేవి, ఎంపీడీవో మమతా దేవి సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పిచికారిపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-రొద్ధం: మండల పరిధి పెద్ద గువ్వలపల్లి మాజీ సింగల్ విండోఅధ్యక్షులు జై మారుతి రెడ్డి పొలంలో బుధవారం డ్రోన్ సహాయంతో క్రిమిసంహార మందులు పిచికారి ఎంపీపీ చంద్రశేఖర్ రిమోట్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఏర్పాటు చేసిన రైతు సమావేశం ఉద్దేశించి రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం జెడి సుబ్బారావు, శాస్త్రవేత్త మల్లేశ్వరి, పెనుగొండ ఏడి స్వయంప్రభ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి తక్కువ సమయం ఎలాంటి అపాయం లేకుండా డ్రోన్ పిచికారి పై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి నివేదిత,తాహసిల్దార్ అనంత చారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, నాయకులు రాజగోపాల్ రెడ్డి,రాజారెడ్డి,అంజన్ రెడ్డి,చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి,సర్పంచులు,ఎంపీటీసీలు,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆంధ్ర ప్రదేశ్ లోని రజకులను ఎస్సీ జాబితాలో ప్రభుత్వం చేర్చాలని చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సి. లింగమయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా రజకులు బిసి ఏ లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని, చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితాలు గడుపుతూ కాలం వెళ్ళదిస్తున్నారని తెలిపారు. రజకుల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేక ఎదుగుబోలే ది జీవితాన్ని గడుపుతూ,రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా,వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో అగ్రకుల చేతల్లో ఎన్నో అవమానాలు కూడా భరిస్తూ ఉన్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, గుడ్లూరు రామకృష్ణ, గంగాధర, రాధాకృష్ణ, నరసింహులు, రామంజి, ముత్యాలమ్మ ,మంజుల, బయన్న, రాము, రామయ్య, రామాంజనేయులు, నాగేంద్ర, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర-కదిరి: వికలాంగులు అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అర్బన్ సీఐ తమ్మిశెట్టి మధు పేర్కొన్నారు. బుదవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగుల భవనంలో జరిగిన సదస్సులో సీఐ తమ్మిశెట్టి మధు మాట్లాడుతూ అవయవ లోపంతో జన్మించిన వ్యక్తులు అనేకమంది సమాజ పురోగతిలో గొప్ప పాత్ర నిర్వహించారన్నారు. పుట్టుకతో వికలాంగులైన వారికి ప్రత్యేకమైన శక్తులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక గౌరవాధ్యక్షులు జి.ఎల్. నరసింహులు, సిఐటియు నాయకులు జగన్మోహన్, ముస్తాక్, ఫైరోజ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కదిరి డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు చంద్రకళ,హరి, కుల్లాయప్ప పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న జీతాల వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర- కదిరి: కదిరి పడమర ఐసిడి ఎస్ ప్రాజెక్టులో అంగన్వాడీలకు పెండింగ్లో ఉన్న జీతాలు, బిల్లులు, సెంటర్ అద్దెలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి అనేకమంది అంగన్వాడీలకు జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కూరగాయల బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించాలని విన్నవించిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సెంటర్లకు అందించే పాలు కోడిగుడ్లు, బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని నేను ప్రకారం పిల్లలకు భోజనాలు పెట్టాలంటే అప్పులు చేసి కాలం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న జీతాలు, బిల్లులు చెల్లించాలని హెచ్చరించారు.అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నిషా, ప్రాజెక్ట్ నాయకురాలు రంగమ్మ, సువర్ణ, రామలక్ష్మి, సుజాత, లక్ష్మి దేవి సిఐటియు నాయకులు జగన్మోహన్, ముస్తాక్, ఫైరోజ్ పాల్గొన్నారు.

రోగులకు పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎన్జీవో హెూం లో క్షయ రోగులకు పౌష్టిక ఆహారమును పట్టణంలోని శ్రేయస్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ బాబు బుధవారం శామీర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ప్రధానమంత్రి టీవీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా నిశ్చయమిత్ర ద్వారా 25 మంది టీవీ రోగులకు నెలకు 500 రూపాయలు విలువగల న్యూట్రీషియన్ ఫుడ్ తో పాటు ఆరు నెలల పాటు న్యూట్రీషియన్ ఇవ్వడం జరిగిందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సాల్మన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహార మద్దతు కలుగుతుందని క్షయరోగం జబ్బు నుంచి కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఈ పౌష్టిక ఆహారాన్ని దాతలైన డాక్టర్ కుమార్ బాబు, అనూష, శామీర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ షబ్బీర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీవీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ బుధవారం రొద్దంలో వెలసిన శ్రీ లక్ష్మిప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయమునందు రెండవ తేదీ ఉదయం 3గంటల నుండి ముక్కోటి వైకుంఠ ఏకాదశి 12వ వార్షికోత్సవ కార్యక్రమానికి గుడి నిర్వాహకులు ఎమ్మెల్యేలు కార్యాలయం నందు ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి విచ్చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సగర రాష్ట్ర డైరెక్టర్ నరసింహప్ప, కొండన్న, విశాలాంధ్ర విలేఖరి గోవిందు మరియు ఉప్పర కులస్తులు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళులు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని దాస గౌడనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు రామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. జెడ్పిటిసి ఉమేష్,రామిరెడ్డి భౌతిక కాయనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో రామిరెడ్డి చురుకుగా పని చేశాడని, అతని లేని లోటు పార్టీకి నష్టం అన్నారు. అతని సేవలను కొనియాడారు.జడ్పిటిసి వెంట సర్పంచ్ నరసింహమూర్తి,రంగనాథ్,శివకుమార్,మల్లప్ప,తిప్పేస్వామి పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు

విశాలాంధ్ర-లేపాక్షి: క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి

ఛాంపియన్ గా నిలవడం పులమతి గ్రామానికి గర్వకారణమని సర్పంచ్ అశ్వత్ నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-15 ఫుట్ బాల్ లీగ్ పోటీలలో చాంపియన్ గా లేపాక్షి జట్టు నిలిచింది. ఈ జట్టులో పులమతి విద్యార్థినీలు ప్రాతినిధ్యం వహించడం పట్ల గ్రామ సర్పంచ్ అశ్వత్ నారాయణ తో పాటు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ మంజునాథ్, ఉపాధ్యాయులు విద్యార్థినిలను అభినందించారు. బుధవారం పులమతి పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థినులు కు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అయితే ఈ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఛాంపియన్ గా రాణించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఫిజికల్ డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు.

'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-ఆమడగూరు: వైసీపీ పాలనలో పరిపాలన కుక్కలు చింపిన విస్తరిలా ఉందని, రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా ఈ దరిద్రం పోతుందని ఎదురు జగన్ పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ పాలనకు చమర గీతం పాడే సమయం ఆసన్న మైందనీ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని హరిపురం, జెకె పల్లి లలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని, నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని విమర్శించారు. ప్రశ్నించిన నాయకులను పోలీసుల ద్వారా అరెస్టు చేస్తున్నారన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వ పాలన చూస్తూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ అరాచక దౌర్జన్య పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని రాబోవు ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ధృతరాష్ట్ర పాలనపై ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జయప్ప,సానివారిపల్లి రాజారెడ్డి, కుమార్ రెడ్డి,తెలుగు యువత మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రామానుజులు నాయుడు, కుమ్మర రెడ్డప్ప, డాక్టర్ రవి, చెన్నప్ప, రంగప్ప, ఆదెప్ప, కుమార్ రెడ్డి, అంజినప్ప, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధిలో ఉన్న బట్రేపల్లి సమీపానగల రైస్

మిల్ వద్ద గత రెండు రోజుల క్రితం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గంజి వారి పల్లి కి చెందిన బాబావలి కాళ్లు విరిగి పోయిన విషయం అందరికీ విధితమే. బాబావలి కిడ్నీ సంబంధిత వ్యాధితో కూడా బాధపడుతూ ఉండటంతో ఆనాడు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి. సిద్ధారెడ్డి కదిరి స్థానిక ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు 50 వేల రూపాయలను ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్ గంజి వారి పల్లి గుణరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పురుషోత్తం రెడ్డి, ఫయాజ్ అహ్మద్, మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, ఫక్రుద్దీన్,మౌలాలి, ముష్కిన్, బాబు, కమాల్, బాదుల్లా, మాబు సుబహాన్, దస్తగిరి, వలిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశానికి సకాలంలో హాజరుకండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఉదయం 11గంటలకు కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, వైస్ చైర్మన్లు సకాలంలో హాజరుకావాలని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అజెండాలోని 36 అంశాలను కౌన్సిల్ సమావేశంలో చదివి, వినిపించి, తదుపరి వారి అభిప్రాయాల మేరకు ఆమోదం తెలపడం జరుగుతుందన్నారు. వార్డుల అభివృద్ధి సమస్యల గూర్చి కూడా చర్చించడం జరుగుతుందన్నారు. కావున సకాలంలో అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.కమిషనర్ మల్లికార్జున పట్టణంలోని కొత్తపేటలో గల సచివాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సచివాలయాల్లో ప్రజలకు చేస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకుని,కంప్యూటర్ నమోదు ప్రగతిని తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయాలని తెలిపారు. సమయపాలన పాటించాలని,నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదు అధికారుల ద్వారా పరిష్కరించే దిశగా చేసినప్పుడే సచివాలయానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు.వార్డు ఇంచార్జ్ చాంద్ బాషా,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బస్టాండ్ శిథిలావస్థకు చేరకుండా కాపాడండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను శిథిలావస్థకు చేరకుండా కాపాడి బస్సుల రాకపోకలు సాగించాలని సత్య సాయి జిల్లా టీడీపి అధికార ప్రతినిధి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. బుధవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ బస్టాండ్ నుంచి సదుర ప్రాంతాలకు బస్సుల రాకపోకలు కొనసాగే వాని గతంలోనిత్యం ప్రయాణికులతో కళకళలాడుతున్న బస్టాండు నేడు నిరుపయోగంగా మారి శిథిలావస్తకు చేరుకుందని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ కు పూర్వ వైభోగం తీసుకొచ్చి బస్టాండ్ నుంచి రాకపోకలు కొనసాగించి,కంట్రోలర్ను నియమించి ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోకుండా కాపాడాలని తెలియజేశారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం శైలజ బుధవారం తెలిపారు. వారు మాట్లాడు తూ బేస్బాల్ అండర్ 14 బాలుర విభాగంలో వి.పార్థసారథి అనే విద్యార్థి కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని, నెట్ బాల్ అండర్ 14 బాలుర విభాగంలో ఎం. కార్తీక్ నాయక్ నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని, బాల్ బాడ్మింటన్ అండర్ 17 బాలుర విభాగంలో ఎం. పవన్ కుమార్ మదనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని, అండర్-14 బాలుర బాల్ బాడ్మింటన్ విభాగంలో యు. చిరంజీవి, బి. మహేష్ పొద్దుటూరులో ఈనెల 29 నుండి 31 వ తేదీ వరకు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల హెచ్ఎం తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు హేమలత, తులసి, శంకర నారాయణ, శ్రీనివాసులు, ప్రసాద్ బాబు, రామకృష్ణ, నాగరాజు, లీలావతి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ట్యాబులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వము విద్యార్థులకు ఉచితంగా ట్యాబులను

అందిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి గంగాదేవి, సర్పంచ్ గీతాబాయి, హెచ్ఎం శ్రీకాంత్ తెలిపారు. మండల పరిధిలోని చనరాశి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బుధవారం టాబులను పంపిణీ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక విద్యార్థి చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.వైసిపి నాయకులు మటన్ శంకర్, నంజీ రెడ్డి, రామచంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం వెంటనే చేయించండి

విశాలాంధ్ర-లేపాక్షి: జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తూ ఆధార్ కార్డు అనుసంధానం చేసుకొని రైతులకు రెండు రోజుల్లోపు ఆధార్ అనుసంధానం చేయించాలని ఏపీడి శివానంద నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 7000 మంది రైతులు ఆధార్ అనుసంధానం చేసుకోలేదని వారిని గుర్తించి అనుసంధానం చేయించాలని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనులపై ఆయన సమీక్షించారు. సమావేశంలో ఏపీవో జ్యోతి. జేఈ మధుసూదన్ రెడ్డి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు నేడు బహిరంగ వేలం

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్ నందు, గతంలో పట్టబడిన 60 వాహనాలను, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,పుట్టపర్తి ఎన్ఫోర్స్మెంట్ సూపరిటెంట్ ఎస్. రవికుమార్ సమక్షంనందు నేడు 11 గంటలకు (గురువారము) బహిరంగ వేలం వేయబడునని, ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనవచ్చని, వేలం పాటలో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డ్ జిరాక్స్ ను వెంట తీసుకొనిరావలెనని సెబ్ సీఐ ఎన్ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలోని సెబ్ స్టేషన్ పరిధిలో ప్రొబిషనల్,ఎక్సైజ్ నేరములలో పట్టబడిన వివిధ వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 29వ తేదీ వేలము నిర్వహించబడునని, వేలంలో పాల్గొని వాహనములు కొనుగోలుదారులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటుగా నిర్ణయించిన రుసుమును ధరావతు చెల్లించి వేలము పాటలో పాల్గొనవచ్చునని ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా ఇతర వివరములు

కొరకు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర-చేన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం ద్విచక్ర వాహనాలను వేలం వేశారు. వేలంలో మొత్తం 25 ద్విచక్ర వాహనాలు వేలం వేగా తద్వారా 5,08,300 వచ్చిందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. వాహనాల పైన జీఎస్టీ కింద 91 వేల 494 రూపాయలు వసూలు చేయడం జరిగిందని, మొత్తం 5,99,794 రూపాయలు వాహనాలు వేల మంది ద్వారా ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ మరియు ఎక్సైజ్ సిఐ ఉమా భాయి, ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు కీలకంగా పనిచేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు కనుగుణంగా 2024 వచ్చే ఎన్నికలలో 175 స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడానికి సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్ల సారథులు కీలకంగా పనిచేయాలని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించి కన్వీనర్ల ఎంపిక పై గ్రామ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులుగా వ్యవహరిస్తే పార్టీకి, ప్రజలకు మధ్య సచివాలయాల కన్వీనర్లు వారధుల్లా ఉంటారని తెలిపారు. అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని తిరుగులేని శక్తిగా చేయడమే మనందరికి లక్ష్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు

నాగభూషణ్ రెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, రామలక్ష్మమ్మ సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఉప సర్పంచ్ రాజారెడ్డి, బుల్లెట్ బాబు, మేదర శంకర, అశ్వర్థ రెడ్డి, సుకుమార్ గుప్తా, జొన్న ఆంజనేయులు, సర్పంచ్ శివానంద, సురేష్ రెడ్డి, సమరసింహారెడ్డి, ఖాన్ బ్రదర్స్, తోపాటు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సమావేశానికి హాజరుకాని సక్రమంగా పనులు చేయని గ్రామ వాలంటీర్లకు షోకేస్ నోటీసులు అందజేయాలని ఎంపీడీవో రంగనాథ్ గుప్తాకు ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ ఆదేశించారు.

పేకాట రాయుళ్లు పై పోలీసులు ఉక్కు పాదం

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని బొక్సాంపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతున్న రని సమాచారం అందుకొని రొద్దం ఎస్సై నాగ స్వామి నేతృత్వంలో పోలీసులు పేకాట ఆడుతున్న వారిపై దాడి చేయగా 15 మంది పేకాట రాయులన్ను అదుపులోకి తీసుకొని వారి నుంచి 7 బైకులను మరియు వారి నుంచి 1,64,940, రూపాయలను స్వాధీనపరుచుకున్నామని, వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగ స్వామి తెలిపారు.

ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మదూడి గ్రామం లో

బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పట్టపగలే నంజుడప్ప అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తనకు వున్నా వక్క తోట విక్రయించిన డబ్బులు బుధవారం మధ్యాహ్నం నంజుడప్ప కు వక్క తోట కొనుగోలు చేసిన వ్యక్తులు ఇచ్చి వెళ్లిన కొద్దిసేపటికే చోరీ జరగడం కొసమెరుపు. నంజుడప్ప కు డబ్బులు ఇచ్చిన విషయాన్ని తెలుసుకొన్న వ్యక్తుల పనేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతుంది. గత సంవత్సరం క్రితం అదే ఇంట్లో దొంగతనం జరగగా ఆకేసు దర్యాప్తులో ఉండగా మళ్ళీ అదే ఇంట్లో చోరీ జరగడం శోచనీయం. కానీ కుటుంబ సభ్యులు తన ఇంట్లో చోరీ జరిగి నగదు బంగారు ఆభరణాలు అపహరణ జరిగిన అప్రమత్తం గా ఉండకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఎస్ఐ లావణ్య తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నంజుడప్ప ఇంట్లో 1.90 లక్షలు,చోరీకి గురైనట్లు బాధితులు తెలిపినట్లు వివరించారు. క్లూస్ టీం ఆధారంగా బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి పూజ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్లో గల సుబ్రహ్మణ్యస్వామి నాగుల కట్ట ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్టి పూజలను భక్తాదులు నడుమ పురోహితులు విజయ్ కుమార్ శర్మ ఘనంగా నిర్వహించారు. వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహాలకు పాలాభిషేకం,రుద్రాభిషేకం,పంచామృతాభిషేకం తోపాటు వివిధ పూల మాలలతో అలంకరణ నిర్వహించారు.మంగళ వాయిద్యాలు,వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. తదుపరి వల్లి, దేవసేన,సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించబడిన వాటిని పట్టణ పురవీధుల్లో పల్లకి సేవను నిర్వహించారు.పల్లకి సేవలో స్వామివారి సంకీర్తనలతో మారుమోగాయి. ఈ సుబ్రహ్మణ్య షష్టి పూజా వేడుకలు దాతలద్వారా నిర్వహించడం జరిగిందని పురోహితులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తాదురు పాల్గొన్నారు.

లోకేష్ ను కలిసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు

విశాలాంధ్ర-చెన్నే కొత్తపల్లి : రాప్తాడు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్

అధ్యక్షులు ఈడిగ భార్గవ్ గౌడ్ బుధవారం అమరావతిలో తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ఈడిగ భార్గవ్ గౌడ్ రాప్తాడు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా పని చేస్తున్నారు. బుధవారం ఆయన నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు భార్గవ్ గౌడ్ తో రాప్తాడు నియోజకవర్గ పరిస్థితులను గురించి ఆరా తీశారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, రాప్తాడు నియోజకవర్గంలో టిడిపి జెండాఎగరవేయాలని సూచించినట్లు భార్గవ్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా సి కె పల్లి మండలం తెలుగు యువత నాయకుడు చందమూరు భరత్ ఆధ్వర్యంలో తెలుగు యువత కార్యకర్తలు కూడా నారా లోకేష్ బాబును కలిసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి మహోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: పంచాయితీ పరిధిలోని చేనేపల్లి గ్రామంలో బుధవారం నాగ సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవం, అర్చకులు కిషోర్ స్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్వామివారికి అర్చకులు తెల్లవారుజాము నుండి అభిషేకర్చనలు, విశేష పూజలు, విశేష అలంకరణ చేసి,పంచామృతా భిషేకం,రుద్రాభిషేకం, సర్వదర్శనం, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రీనివాసులు కట్టదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ తరుణంలో సిపిఐ, సిపిఎం, వైసిపి, టిడిపి, జనసేన, పార్టీల నాయకులు, భక్తాదులు విరివిగా పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ

కళాశాల నందు ఫ్రెషర్స్ దేవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యాజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అధ్యాపకులు తోటి విద్యార్థులతో స్నేహ భావిత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు చదువులతోపాటు, క్రీడలలో కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చి కళాశాలకు గౌరవం తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సుందర్ మోహన్ రెడ్డి, దస్తగిరి, ఆదినారాయణ, ఓబయ్య, వెంకట కృష్ణయ్య, రాజశేఖర్ , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.